# తపస్వి - క్రీడా

తెలుగు దినపత్రిక

[redacted] | 30 జూన్ 2026 | www.tmedia.net.in | ఖమ్మం : సంపుటి-11 | సంచిక-168




## 'శివుడి కుమారుడు- పార్వతి గర్వం'

# ఎన్టీఆర్- త్రివిక్రమ్ మూవీ

జూనియర్ ఎన్టీఆర్- త్రివిక్రమ్ కాంబో ప్రాజెక్ట్‌ను అధికారికంగా అనౌన్స్ చేశారు. కొన్ని నెలలుగా ఊరిస్తూ వస్తున్న మేకర్స్ సోమవారం ఈ ప్రాజెక్ట్‌ను అఫిషియల్‌గా అనౌన్స్ చేశారు.

'శివుని కుమారుడు, పార్వతీదేవి గర్వం, అద్వంత సేనాని' అనే క్యాప్షన్‌ను జోడించారు. ఈ పోస్టర్‌లో త్రిశూలం, బ్యాక్‌గ్రౌండ్‌లో యుద్ధ భూమి వాతావరణం ఉన్నాయి. ఓవరాల్‌గా ఇది ఆసక్తిని పెంచుతుంది.


'ఉత్తరాన జన్మించి, హృదయభూమిలో రూపుదిద్దుకొని, దక్షిణాదిన ఆరాధించబడుతోంది. ఇప్పుడు, విశ్వానికి చెందాలని రాసిపెట్టి ఉన్న ఒక గాథ'

– సిద్ధార్థ నాగవంశీ

## భారతీయులు తెగ నచ్చేస్తున్న

# "కొరియన్ వెబ్‌సిరీస్"లు!

## - ఓటీటీల్లో అందుబాటులో!








కొరియన్ వెబ్‌సిరీస్ అంటే మన వాళ్లకే కాదు! ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ ఎక్కువే. 'స్క్విడ్ గేమ్', 'క్రాష్ ల్యాండింగ్ ఆన్ యూ', 'గార్డియన్', 'డిసెండెంట్స్ ఆఫ్ ది సన్' అనే కొరియన్ వెబ్ సిరీస్ (కె-డ్రామాలు)లు విశేష ఆదరణ పొందాయి.

భారతీయ యువతలో వీటికి చాలా క్రేజ్ ఉంది. విభిన్న కథలు, సుందర్ విజువల్స్, మేకింగ్ క్వాలిటీ, బీజీఎం చాలా ఆసక్తిగా ఉంటాయి.

ఇవి నెట్‌ఫ్లిక్స్‌తో పాటు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్స్ ద్వారా ప్రేక్షకులకు దగ్గరయ్యాయి. తెలుగు డబ్బింగ్, సబ్ టైటిల్స్ అందుబాటులో ఉండడంతో వీక్షకుల సంఖ్య పెరిగిపోయింది.







# ఒలింపిక్స్ బరిలో టీమిండియా..

## ఆసియా నుంచీ ఏకైక జట్టుగా రికార్డు..



మహిళల పొట్టి ప్రపంచకప్- 2026 నుంచి లీగ్ దశలోనే నిష్క్రమించిన భారత జట్టుకు ఓ తీపికబురు. మెగా టోర్నీలో సెమీస్ చేరలేకపోయిన టీమిండియా 2028 ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. లాస్ ఏంజెల్స్‌లో జరుగనున్న విశ్వ క్రీడల్లో భారత్ బెర్తు దక్కించుకుందని సోమవారం అంతర్జాతీయ క్రికెట్ మండలి వెల్లడించింది.

ఆసియా జట్లలో ఒకటైన భారత్ టీ20 వరల్డ్‌కప్‌లో అత్యధిక పాయింట్లతో ఒలింపిక్స్‌కు క్వాలిఫై అయిందని ఐసీసీ తెలిపింది.

# ఐర్లాండ్‌కు ఊహించని షాక్..

## హెడ్‌కోచ్ మలన్ రాజీనామా..


భారత జట్టుపై చరిత్రాత్మక సిరీస్ విజయంతో సంబురాలలో మునిగితేలుతున్న ఐర్లాండ్‌కు ఊహించని షాక్ తగ్లిలింది. పొట్టి సిరీస్‌లో ఐరిష్ జట్టు విజేతగా నిలవడంలో కీలకమైన హెడ్‌కోచ్ హెన్రిచ్ మలన్ రాజీనామా చేశాడు.

మూడు సార్లు టీ20 ఛాంపియన్ టీమిండియాను క్లీన్‌స్వీప్ చేసిన టీమ్‌కు కోచ్‌గా ప్రశంసలందుకుంటున్న మలన్ సగర్వంగా తన బాధ్యతల నుంచి వైదొలిగాడు.




### అమెరికా ఓపెన్‌లో

# కిదాంబి శ్రీకాంత్‌కు రన్నరప్ స్థానం



ఆమెరికాలో జరిగిన యుఎస్ ఓపెన్ సూపర్-300 టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ ఫైనల్లో చైనీస్ తైపీకి చెందిన Su Li-yang చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచాడు.

మాజీ ప్రపంచ నంబర్-1 శ్రీకాంత్ ఈ సీజన్‌లో తన తొలి ఫైనల్‌ను రన్నరప్‌గా ముగించాడు.

# హాకీలో భారత్ విజయం



ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో భారత పురుషుల హాకీ జట్టు అద్భుత పోరాటంతో ఇంగ్లాండ్‌పై విజయం సాధించింది. నిర్ణీత సమయంలో ఇరు జట్లు ఒక్క గోల్ చేయలేకపోవడంతో మ్యాచ్ 0-0తో డ్రాగా ముగిసింది. అనంతరం జరిగిన పెనాల్టీ షూటౌట్‌లో భారత్ 3-2తో ఇంగ్లాండ్‌ను ఓడించింది. భారత గోల్‌కీపర్ అద్భుత సేవలతో జట్టును విజయతీరాలకు చేర్చగా, షూటౌట్‌లో భారత ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి గోల్స్ నమోదు చేశారు.

## ఈరోజు ముఖ్యాంశాలు

- తీవ్ర వర్షాలు : 17 రాష్ట్రాలకు IMD హెచ్చరిక
- రైతు భరోసా : ఉపాధ్యాయుల జీవోకి కేబినెట్ ఆమోదం
- పెట్రోల్ ధరలు మళ్లీ పెరుగుదల
- PM-KISAN 23వ విడత విడుదల జూలైలో
- TG PGECET ఫలితాల విడుదల
- డిజిటల్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ గడువు జూన్ 30 వరకు పొడిగింపు